

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## మీ నెల్లూరు బిడ్డను ఆశీర్వదించండి సిఎం జగన్



**నెల్లూరు రూరల్, మే 4, ప్రభాతవార్త** మేమంతా సిద్ధం సభకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెల్లూరు ప్రజలకు పరిచయం చేసి ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి ఆశీర్వదించాలని కోరారు. శనివారం నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్‌లో మేమంతా సిద్ధం బహిరంగ సభలో జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ సాయి అన్న మంచి వాడు సౌమ్యుడు మంచి వ్యక్తి అన్నారు. ఇలాంటి వ్యక్తిని ఎంపిగా గెలి పించుకుంటే జిల్లాకు మంచి జరుగుతుందని అన్నారు. ఆ నమ్మకం విశ్వాసం నాకు ఉన్నాయని అన్నారు. సాయన్నకి మీ చల్లని దీవెనలు ఆశీస్సులు ఇవ్వాలని సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రజలను కోరారు.

## టిడిపి అంటే ఓ నమ్మకం



**నెల్లూరు వైద్యం, మే 4, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ అంటేనే ఒక నమ్మకమని తెలుగుదేశం పార్టీ నగర ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ తెలిపారు. శనివారం నగరంలోని గోమతినగర్ నారాయణ క్యాంప్ కార్యాలయంలో నారాయణ విద్యా సంస్థల జిఎం రెడ్డి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నారాయణ సమక్షంలో పలువురు నాయకులు టిడిపిలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా నారాయణ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ రాష్ట్రానికి టిడిపితోనే మంచి జరుగుతుందని ప్రజలంతా నమ్ముతున్నారన్నారు. అందుకు ప్రత్యక్ష నిదర్శనమే రోజురోజుకు టిడిపిలోకి కొనసాగుతున్న వలసలేనని తెలిపారు. రాష్ట్ర సర్వతోముఖంగా అభివృద్ధి చెందాలంటే అది విజనరీ ఉన్న నేత చంద్రబాబు వల్ల సాధ్యమవుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని జగన్ సర్వనాశనం చేశారని మండిపడ్డారు. వైసిపి పాలనలో పంచాయితీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేయడమే గాక చెత్తపన్ను వేసి ఆయా ప్రాంతాలను మురికి కూపాలుగా మార్చిన ఘనత జగన్‌కే దక్కిందని ఎద్దేవాచేశారు. చెత్తపన్ను వేసిన ప్రభుత్వం గ్రామాల్లో, పట్టణాల్లో చెత్తను ఎత్తివేయక పోవడంతో ప్రజలు రోగాల భారిన పడ్డారని ధ్వజమెత్తారు. ఈ చెత్త ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజలు వైసిపిని అధికారం నుంచి తొలగిస్తారని అన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే యువగళం పథకం ద్వారా 20 లక్షల నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని నారాయణ మాటిచ్చారు. నిరుద్యోగులకు యువగళం నిధి కింద నెలకు రూ. 3 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

## మా మద్దతు తేదేపాకే




**నెల్లూరు వైద్యం, మే 4, ప్రభాతవార్త** జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకే మా మద్దతని మాదిగల ఆత్మీయ సమావేశంలో సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పందింటి సుబ్బయ్య ప్రకటించాడు. శనివారం నగరంలోకి స్థానిక మహేశ్వరి పరమేశ్వరి కళ్యాణమండపంలో సీమాంధ్ర ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పందిటి సుబ్బయ్య ఆధ్వర్యంలో మాదిగల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా రాజ్యసభ సభ్యుడు, నెల్లూరు ఎంపి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తనకు మద్దతు పలికిన సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ నేతలకు ధన్యవాదాలు తెలియజేసారు. మాదిగల హక్కుల కోసం తమ వంతుగా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఏ అవసరం వచ్చినా తాము ముందు ఉంటామన్నారు. నెల్లూరు ఎంపిగా గెలిచిన తర్వాత మాదిగలతో తన సొంత విపిఆర్ కన్వర్షన్ హాల్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. రూరల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తమకు మద్దతు తెలిపేందుకు పెద్ద ఎత్తున మాదిగల రావడం అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరు రూరల్‌లో తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీమాంధ్ర ఎంఆర్‌పిఎస్ గౌరవ అధ్యక్షులు కాకి శ్రీనివాసులు, టిడిపి నేత మాతంగి కృష్ణ, ప్రసాద్ రావు, బిజేపి నేత బర్రె శ్రీనివాసులు, పలిగిరి చిన్నయ్య, సాల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు పక్కాగా ఏర్పాట్లు



**నెల్లూరు అర్బన్,మే4,ప్రభాతవార్త** జిల్లాలో పోలింగ్ విధులకు హాజరయ్యే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వినియో గిం చుకునేందుకు అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం నెల్లూరు నగరంలోని దర్గామిట్ట జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. గదుల కేటాయిం పు, వెబ్ కాస్టింగ్ మొదలైన ఏర్పాట్లను అధికారుల ను అడిగి తెలుసుకున్నారు. పిఒ, ఏపీవో, ఓపిఓలకు పోస్టల్ బ్యాలెట్‌పై నిర్వహిస్తున్న శిక్షణను పరిశీలించారు. దర్గామిట్ట జడ్పీ హైస్కూల్లో ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగిం చుకోనున్నారు. ఈ నెల 5నుండి 7వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వినియోగించుకునేందుకు అవకాశం ఉంది. కలెక్టర్ వెంట పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు శ్రీనివాసులు, వెంకట్రావు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం మాతోనే సాధ్యం:విజయసాయిరెడ్డి



**నెల్లూరు రూరల్,మే 4,ప్రభాతవార్త:** 13వ తేదీ జరగబోవు సార్వత్రిక ఎన్నికలు పేదలకు పెత్తందారులకు జరుగుతున్న ఎన్నికల సంక్రమం అని వైసిపి ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి అన్నారు. శనివారం మేమంతా సిద్ధం సభలో ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన బడుగు బలహీన వర్గాల పక్షాన వైయస్సార్సీపి ఉందన్నారు. పెత్తందారులుగా తెలుగుదేశం ,జనసేన, బిజెపి పార్టీ వ్యవహరిస్తుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ రౌబీ మొక్కలు చెప్పే మాటలు నమ్మొద్దు అన్నారు. నెల్లూరు ప్రజలు రాజకీయంగా చైతన్య వంతులని నెల్లూరులో ఉన్నవారు బయట ప్రాంతాల్లో వ్యాపారులను చేసుకుంటూ నెల్లూరు జిల్లాని అభివృద్ధి చేయాలన్న ఆలోచన లేకుండా ఉన్నారని అలాంటి వారికి మీ ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. ఎంపీగా నన్ను వైసిపి ఎమ్మెల్యేలుగా ఏడు మంది గెలిపించుకుంటే జిల్లా అభివృద్ధి బాటలో ము8ందుకు సాగుతుందన్నారు. అభివృద్ధి సంక్షేమం సమంగా చూసె ఎకైక ప్రభుత్వం వైయస్సార్సీపి ప్రభుత్వాన్ని ఆయన అన్నారు. ప్రజలందరూ ఒక్కసారి ఆలోచించి వైయస్సార్సీపి అభ్యర్థులను ఆశీర్వదించాలని ఆయన పిలుపునిచ్చారు.

## 28వ వార్డులో కావ్య ఎన్నికల ప్రచారం



**కావలి, మే 4 ప్రభాతవార్త** కావలి పట్టణం 28వ వార్డులో టిడిపి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ వార్డు ఇన్‌చార్జ్, కాపు నేతలు నాగిశెట్టి మాల కొండయ్యనాయుడు, నున్నా మురళి, తదితర టిడిపి నేతల ఆధ్వర్యంలో కావ్య ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోని అందజేసి అవగాహన కల్పించారు. రాష్ట్రాభివృద్ధి కావాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలన్నారు. తనకు ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధిని పరుగులు తీయిస్తానన్నారు. కావలి పట్టణాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దుతానన్నారు. కావలి ఎమ్మెల్యే మాయమాటలు నమ్మి ఓటు వేస్తే కావలి అంధకారంలోకి వెళ్తుందన్నారు. ఈ ఎన్నికలలో ప్రతాప్‌రెడ్డిని చిత్తుగా ఓడించాలని కోరారు. నెల్లూరు ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు సంసిద్ధమయ్యారన్నారు. ఈ వార్డులో కావ్యకు మహిళలు హారతులు ఇచ్చి పూలవర్షం మధ్య స్వాగతం పలికారు. టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు వైఎస్ షర్మిల రాక



**నెల్లూరు రూరల్, మే 4, ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం తీసుకొచ్చి పార్టీకి బలం పెంచుందుకు ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నెల్లూరు జిల్లాకు విచ్చేయనున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థుల తరపున ఆమె ఎన్నికల ప్రచారం చేయనున్నారు. ముందుగా కోవూరు సెంటర్ చేరుకుని బజారు వీధుల్లో ప్రచారం చేస్తారు. మధ్యాహ్నం మూడు నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు న్యాయయాత్ర చేపట్టనున్నారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల రాజు, డిసిసి జిల్లా అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి, తదితరులు ఆమె వెంట ఉంటారు.

# అభివృద్ధి లేదన్నా విష ప్రచారం నమ్మొద్దు





**నెల్లూరు రూరల్, మే 4, ప్రభాతవార్త** ఈ 59 నెలల పాలనలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన మీ బిడ్డ మీ ఆశీస్సుల కోసం మీ ముందుకు వచ్చాడని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్‌లో శనివారం జరిగిన మేమంతా సిద్ధం సభలో సిఎం జగన్ ప్రసం గించారు. మరో తొమ్మిది రోజుల్లో ఎన్నికల కురుక్షేత్రం జరుగనుంది. వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి జరగలేదంటూ చంద్రబాబు నాయుడు విషప్రచారం చేస్తున్నాడని సిఎం జగన్ మోహన్ రెడ్డి అన్నారు. అభివృద్ధి జరగలేదు అంటున్న వారి మాటలకు నెల్లూరు నుంచి సమాధానం చెబుతామన్నారు. మూడు సార్లు సిఎంగా పనిచేసిన చంద్రబాబు పేరు చెబితే పేద ప్రజలకు గుర్తొచ్చే ఒక్క అభివృద్ధి పని లేదన్నారు. బాబు పేరు చెప్తే గుర్తుకొచ్చే ఒక్క స్కీము లేదు ఒక మంచి పని లేదన్నారు. మీ బిడ్డ జగన్ ఏ వివక్ష లేకుండా నేరుగా బటన్ నొక్కి మా అక్క చెల్లెమ్మ కుటుంబాలకు 2 లక్షల 70 వేల కోట్ల రూపాయిలు ఇచ్చానన్నారు. గతంలో ఎప్పుడుజరిగిన విధంగా రాష్ట్ర చరిత్రలో నాలుగు లక్షల ఉద్యోగాలు ఉంటే రెండు లక్షల 30 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 99 శాతం హామీల అమలు చేశామన్నారు. ఇంత చేసిన జగన్ ప్రభుత్వాన్ని చంద్రబాబు అబద్దాలు చెబుతున్నారని అన్నారు. జగన్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏంటో నెల్లూరు నుంచి చూపిద్దాం అందరూ సిద్ధమేనా అని పిలుపునిచ్చారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కొత్తగా 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నామని తెలిపారు. కొత్తగా 4 సిపోర్ట్స్ నిర్మిస్తుందన్నారు. ఫిషింగ్ హార్బర్లు కడుతుందన్నారు. ఫిష్ లాండింగ్ సెంటర్స్, నెల్లూరు జిల్లాలో రామయ్య పట్నం పోర్టు, జువ్వల దీన్నె ఫిషింగ్ హార్బర్ పూర్తయిపోవచ్చు అని ఇవన్నీ అభివృద్ధి కాదా ప్రశ్నించారు. నాడు నేడు పథకం కింద పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేశామన్నారు. మీ బిడ్డ ప్రభుత్వం వచ్చే వరకు మీరు ఎప్పుడైనా ఊహించరా ప్రభుత్వ పాఠశాలలో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయని అని ఆయన అన్నారు. ఎన్నడూ లేని విధంగా గ్రామ స్వరాజ్యానికి పలికేమన్నారు. గ్రామ సచివాలయాలతో పాటు విలేజ్ క్లినిక్స్ ఏర్పాటు చేశామన్నారు. రెండు లక్షల 60 వేల మంది వాలంటీర్లు ప్రజా సేవలో నిమగ్నమై ఉన్నారన్నారు. ఇంటి వద్దకే సంక్షేమం ఇంటి వద్దకే పథకాలు ఇంటి వద్దకే పెన్షన్, ఇంటి వద్దకే రేషన్, ఇచ్చిన ఘనత మాదన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తికాక ప్రకాశం జిల్లాలో ఫ్లోరిన్ బాధితులను పట్టించుకున్న పాపాన ఏ ప్రభుత్వం పోలేదని అన్నారు. అలాంటిది మన ప్రభుత్వం వచ్చాక పనులు పూర్తి చేసి ప్రకాశం జిల్లా ప్రజలకు నీళ్ళు అందిస్తున్నామన్నారు. నెల్లూరు మ్యారేజ్ సంఘం బ్యారేజ్ పూర్తి చేసింది జాతి కల్కతం చేసింది మన ప్రభుత్వమే అన్నారు. చిత్రపతి రిజర్వాయర్, గండికోట రిజర్వాయర్, పులిచింతల రిజర్వాయర్, ఈ అన్ని రిజర్వాయర్‌లో పూర్తిగా నీళ్ళు నింపుతున్నామంటే ఆ ఘనత మాదన్నారు. ఎయిర్ పోర్ట్‌లో విస్తరణ మా హయాంలోనే జరుగుతుందన్నారు. మూడు ఇండస్ట్రీ కాలి డార్స్, పనులు ఉరుకులు పరుగులుగా సాగుతు న్నాయని తెలిపారు. చంద్రబాబు హయాంలో రాష్ట్రానికి ఎప్పుడు రానీ పారిశ్రామికవేత్తలు, ఈనాడు రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నారు. ఐదేళ్ళు చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు 32 వేల కోట్లు అయితే జగన్ ప్రభుత్వం వచ్చాక లక్ష కోట్లు అన్నారు. ఇవన్నీ కాకుండా పేదవాళ్ల అభ్యున్నతికి 130 సార్లు బటన్ నొక్కానని జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. ఇంత అభివృద్ధి జరిగినా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ తప్ప ఇంకేదైనా ఉందా అని ఆయన చంద్రబాబును అడిగారు. కులం మతం ప్రాంతం వర్గం చివరికి ఏ పార్టీకి వాళ్లు ఓటు వేశారా అనేది కూడా చూడకుండా సంక్షేమ పథకాలు అందించామని ఆయన అన్నారు. మీ బిడ్డ మంచి చేశాడనిపిస్తే మీరు సైనికుల నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 2014లో చంద్రబాబు హామీలు ఇచ్చిన పాంప్లేటును ఆయన ప్రజలకు చూపించారు. అప్పుడు ఆయన ఇచ్చిన మేనిఫెస్టోని నమ్మి 2014లో గెలిపిస్తే 2019లోపు అవేవీ నెరవేరలేదని తెలిపారు అవినీతి రహిత పాలన రావాలంటే మరోసారి ప్రజలందరూ రెండు బటన్‌లు నొక్కి 175కు 175 ఎంపి 25 స్థానాలు గెలిపించేందుకు మీరు సిద్ధమేనా అని అన్నారు. అక్కడో ఇక్కడో ఎక్కడో మన గుర్తు తెలియని వారు ఉంటే అన్నా మన గుర్తు ఫ్యాన్ అంటూ ఫ్యాన్ గుర్తు నమోనాను జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు చూపించారు. మంచి చేసిన మన ఫ్యాను ఇంట్లో ఉండాలి. చెడు చేసిన సైకిల్ ఇంటి బయట ఉండాలని తాగేసిన టీ గ్లాస్ షింక్‌లో ఉండాలి అని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలు సంక్షమంలో నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిని, నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయి రెడ్డిలను దీవించాలని కోరారు.

## అవినీతిని అరికట్టిచూపిస్తా: ప్రశాంతిరెడ్డి



**విడవలూరు,మే 4,ప్రభాతవార్త:** తెలుగుదేశం ప్రభుత్వం రాగానే కోవూరు నియోజకవర్గం లో అవినీతిని అరికట్టి చూపిస్తానని నెల్లూరు పార్లమెంటు టిడిపి ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు టిడిపి ఉమ్మడి అభ్యర్థులు వెల్లడించారు. శనివారం ఊటుకూరు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో బాగంగా గ్రామ నాయకులు కార్యకర్తలు వేమిరెడ్డి దంపతులకు గజ మాలలు వేసి వివిధ రకాల వేషాలతో కోలాటంతో, జనసేన పార్టీ పవన్ కళ్యాణ్, నందమూరిబాలకృష్ణ, చంద్రబాబు నాయుడు వేషాలతో, గజమాలతో ఘన స్వాగతం పలికారు. వేమిరెడ్డి అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఒక బ్రాండెడ్ ముఖ్యమంత్రిగా గెలవడం ఖాయం అన్నారు. ఇఫ్కో పారిశ్రామికలు ఉన్నాయి వాటిల్లో ప్రతి యువతి యువకులకు ఏడాదికి నాలుగు లక్షల ఉద్యోగాలు ఇప్పించడం జరుగుతుందన్నారు. విజయసాయిరెడ్డి నిత్యం టిడిపి వాళ్ళ తోనే ఫోన్లో మాట్లాడుతాడు తప్ప వైకాపాలతో ఎప్పుడు కూడా మాట్లాడని తెలియజేశారు. ఎన్నికల అయిపోయిన మరుసటి రోజు నుండి ఢిల్లీలో ఉంటాడు తప్ప మన జిల్లాలో ఉండడన్నారు. అనంతరం ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో అవినీతి లేకుండా చేసి చూపిస్తామన్నారు. జూన్ నుండి 4000 పెన్షన్, ఇసుక ఫ్రీగా ఇస్తాం, అన్న క్యాంటీన్లు, 12 అంకనముల ఇళ్ల స్థలాలు ఆక్వా రైతులకు కరెంటు చార్జీలు తగ్గిస్తాం, మత్స్యాకారులకు 20000 ఇవ్వడం జరుగుతుంది. సిసి రోడ్లు, ఎస్సీ ఎస్టీలకు సబ్సిడీ లోన్లు, పెన్నా ఆయకట్టకు కాంక్రీట్ నిర్మాణంతో కట్టుదట్టంగా ఏర్పాటు చేస్తాం టిడిపి ప్రభుత్వం రాగానే సంక్షేమం అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఐదేళ్ల నుండి ప్రసన్న కుమార్ రెడ్డి, ఏం చేశాడు చేసిన ఇసుక మాఫియా, గ్రావెల్ మాఫియా ఇలా అవినీతి చేసుకుంటూ పోతున్నది వైకాపా నాయకులు కదా అని ధ్వజమెత్తారు. మా ఇంటి తలపులు ఎలవేళ్లలు తీసి ఉంటాయి. ఎప్పుడైనా ప్రతి ఒక్కరూ రావచ్చని తెలియజేశారు. రామిరెడ్డి విజయభాను రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, రనపర్తి నాగేంద్ర, ఎగురు చంద్రారెడ్డి, ఉచ్చూరు సుదీప్ రెడ్డి, జనసేన పార్టీ నాయకులు చప్పిడి శ్రీనివాసరెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటూరి ప్రచారంలో ఉరకలెత్తిన ఉత్సాహం



**ఉలవపాడు, మే4, ప్రభాతవార్త** : లింగసముద్రం మండలం గంగపాలెం, మాలకొండరాయునిపాలెం పంచాయతీల్లో శనివారం ఉదయం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షుడు వేముల గోపాలరావు ఆధ్వర్యంలో నాగేశ్వరరావుకు ఘన స్వాగతం పలికిన పార్టీ నాయకులు, కార్యకర్తలు తిమ్మారెడ్డిపాలెం చెరువుని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, సోమశిల నుంచి నీళ్లు తెప్పిస్తే చెరువు ఆయకట్టు పరిధిలోని గంగపాలెం రైతుల కష్టాలు తీరుతాయని రాబోయే ప్రభుత్వంలో మొదటగా ఈ పని పూర్తి చేస్తానన్నారు. ఈ ప్రభుత్వంలో రోడ్లు గురించి పట్టించుకోలేదు. గ్రామాల మధ్య లింకు రోడ్డు, ప్రధానమైన డ్రైనేజీ వసతులు ఏర్పాటు చేస్తాను. ఇవ్వన్నీ నెరవేరాలంటే రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నన్ను గెలిపించాలని కోరుతున్నానన్నారు. ఈ సందర్భంగా రెండు పంచాయతీల్లో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరారు.

**గంగపాలెంలో:** స్వర్ణ గురుబ్రహ్మం, వెంకటేశ్వర్లు, ఓంకారం, ముసలయ్య, సురేష్, చిన్నయ్య, పుట్టపు ఆశీర్వాదం, జోసఫ్, రోశయ్య, పాలేరు నాని, బొమ్మల సురేష్, కొనికి బాబి, స్వర్ణ సురేంద్ర, బొమ్మల రాజేష్, చిరుమామిళ్ల సింగయ్య, శెట్టి వీరయ్య, బేతంశెట్టి నాగ ఆంజనేయులు, రావూరి శ్రీను, రావూరు సుబ్బారావు, సాదినేని మాలకొండయ్య, కాగుటూరి వెంకటేశ్వర్లు, గొల్లసుబ్బయ్య తదితరులు నాగేశ్వరరావు సమక్షంలో పార్టీలో చేరారు.

# రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ఇది ఆఖరి పోరాటం !



**కావలి, మే 4 ప్రభాతవార్త** రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ఇది ఆఖరి పోరాటమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఎన్డీఏ కూటమి కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిలు ప్రజలకు పిలుపునిచ్చారు. సైకిల్ గుర్తుకు ఓటేసి రాష్ట్రాభివృద్ధికి ప్రజలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. కావలి పట్టణంలోని 30,32,33 ,34, 37,40 వార్డులలో ఎండను సైతం లెక్కచేయకుండా శనివారం వారిద్దరు వినూత్న రీతిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ నేతలిద్దరుకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులు ఇచ్చారు. పూలవర్షం మధ్య గజమాలలతో ,దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పలు కూడళ్లలో వారు మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి అరాచకాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఆయనను తరిమికొట్టాలన్నారు. కావలిలో వున్న అరాచక పరిస్థితి తొలగాలన్నా, శాంతియుత వాతావరణం వుండాలన్నా, ప్రజలు స్వేచ్ఛగా జీవించాలన్నా ప్రతాప్‌కుమార్‌రెడ్డిని చిత్తుగా ఓడించాలన్నారు. కమీషన్ల సంస్కృతి తొలగి ప్రభుత్వ కార్యాలయాలలో సమయ పాలనతో పనులు జరగాలన్నా కావ్య కృష్ణారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. వెంగళరావునగర్ వంద అడుగుల రోడ్డుతో పాటు ఫైరాఫీసు రోడ్డుకు అనుసంధానం చేసి కచ్చేరిమిట్ట ప్రాంతాన్ని వ్యాపార కేంద్రంగా మారుస్తామన్నారు. పెండింగ్‌లో వున్న సిసి రోడ్లు పూర్తి చేసి ప్రతి ఇంటికి సురక్షిత కొళాయి ఇచ్చి ఇతర వసతులు కల్పించి అభివృద్ధికి సరైన నిర్వచనం చెబుతామన్నారు. అరాచకవాదులు సాగించిన దమనకాండను ప్రజలు గమనించాలన్నారు. ఐదేళ్లుగా కావలిలో అభివృద్ధిని గాలికొదిలేశారన్నారు. చిన్నపాటి వర్షం వస్తే కావలి వరదపట్నంగా మారుతుందన్నారు. కనకపట్నం మాట ఎలా వున్నా వరదపట్నం నుంచి కావలిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి చేసే తెలుగుదేశం పార్టీని గద్దెనెక్కించాలన్నారు. ఎన్డీఏ కూటమి అందరికి అండగా వుంటుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అందరి సమస్యలు పరిష్కారమవుతాయని భరోసా ఇచ్చారు.

**మూడు రాజధానులు పేరుతో రాష్ట్రంలో అరాచకం సృష్టించిన జగన్‌రెడ్డి...** మూడు రాజధానులు పేరుతో రాష్ట్రానికి అరాచక పాలన అందించిన ఘనత జగన్‌రెడ్డికే దక్కిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కావలి టిడిపి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిలు ధ్వజమెత్తారు. ఒక్క అవకాశం పేరుతో అధికారాన్ని చేపట్టి అన్ని వ్యవస్థలను జగన్‌రెడ్డి నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. సంక్షేమాన్ని తీసుకొచ్చిందే తెలుగుదేశం పార్టీ అన్నారు. ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను, సంస్కరణలను ప్రజలకు గుర్తు చేశారు. అదే బాటలో టిడిపి నేత చంద్రబాబునాయుడు కొనసాగిస్తారన్నారు. జాబ్ క్యాలెండర్ పేరుతో జగన్ మోసం చేశాడని దుయ్యబట్టారు. డిఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేశాడన్నారు. ఎన్డీఏ కూటమి శక్తిని ఎవరు ఆపలేరన్నారు. చంద్రబాబు రూపొందించిన సూపర్‌సిక్స్ హామీలు పాశుపతాస్త్రాలుగా పనిచేస్తాయని తెలిపారు. చంద్రబాబు అధికారం చేపట్టగానే తొలి సంతకం మెగా డిఎస్సీపైనే పెడతారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై చంద్రబాబు రెండో సంతకం చేస్తారన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ఇది ఆఖరి పోరాటమని తెలిపారు. ఈ పోరాటంలో ఓటర్లే న్యాయనిర్ణేతలన్నారు. దోచుకోవడం, దాచుకోవడం తప్ప అభివృద్ధి చేయని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు మేనిఫెస్టో పూర్తి స్థాయిలో అమలవుతుందని తెలిపారు. కావలి ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. వేమిరెడ్డి ఎంపి అభ్యర్థిగా పోటీ చేయడం ఈ జిల్లా అదృష్టమన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, రాష్ట్ర కార్యదర్శులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, మొగిలి కల్లయ్య, మన్నవ రవిచంద్ర, గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, నేరెళ్ళ జ్వాలాసుబ్రమణ్యం, గాదంశెట్టి వేణుగోపాల్, తిరివీధి ప్రసాద్, బిజెపి నేతలు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, సి.వి.సి.సత్యం, అంచిపాక కమల, కుట్టుబోయిన బ్రహ్మానందం, మందా కిరణ్, పూనూరు మాధవిరెడ్డి, జనసేన నాయకులు పొబ్బా సాయివిఠల్, సమ్మను వెంకట సుబ్బయ్య, ఆలా శ్రీనాథ్, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగాతరలివచ్చి పాల్గొన్నారు.

## వేమిరెడ్డి,కాకర్లను ఆశీర్వదించండి



**సీతారామపురం మే 4 ప్రభాతవార్త :** ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్‌పిఎస్ మండల ఇన్‌చార్జి కొడవటి కంటి కిరణ్ మాదిగ ఆద్వర్యంలో శనివారం సీతారామపురం మండలంలోని రొంపిదొడ్ల,బసినేనిపల్లి, తంగసానిపల్లి,సింగారెడ్డిపల్లి, అంకిరెడ్డిపల్లి, రంగనాయుడుపల్లి, గ్రామాలలో ఎన్‌డిఎ కూటమి అభ్యర్దుల గెలుపుకై ఎంఆర్‌పిఎస్‌నాయకులు ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతు ఎన్‌డిఎ కూటమి బలపరిచిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్,ఎంపి అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజలకు కాకర్ల చేసిన మేలు అంతాఇంతకాదని అలాంటి గొప్ప మనస్సున్న వ్యక్తిని గెలిపించుకుంటేనే మెట్ట ప్రాంతామైన ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని వారు అన్నారు.సీతారామపురం మండలం ఎక్కడ చూసిన కన్నీటి గాథలే! రాష్ట్ర ప్రభుత్వం 5 సంవత్సరాల కాలంలో అభివృద్ధి ఏమి చెయ్యలేదని పేద ప్రజలు ఆర్తనాదాలే కనబడుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి గంగపట్ల సింహాద్రి, సీనియర్‌నాయకులు మల్లెల తిరుమలేష్,వీరికన్నా, ఎం.నాగరాజు, తదితరులు పాల్గోన్నారు.

## ఏసీ కార్లలో, ఏసీ బస్సుల్లో తిరిగే ప్రశాంతికి పేద ప్రజల కష్టాలు ఎలా తెలుస్తాయి



**ఇందుకూరుపేట, మే4, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం గంగపట్నం పల్లిపాలెం గ్రామంలో జొన్నవాడ ఆలయ చైర్మన్ మపూలురు శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో నల్లపరెడ్డి పుజితా రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుపై తమ ఓటును వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలంతా తమకు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. అనంతరం రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఏసీ కార్లలో, ఏసీ బస్సుల్లో ప్రయాణించే వేమిరెడ్డి ప్రశాంతికి పేద ప్రజల కష్టాలు ఎలా తెలుస్తాయని అన్నారు. కరోనా సమయంలో నిత్యం ప్రజల మధ్య ఉన్నా వ్యక్తి ప్రసన్నకుమార్ రెడ్డి అని, ఇతర రాష్ట్రాలకు ఇతర దేశాలకు వెళ్లి తలదాచుకున్నా వ్యక్తులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి అని అన్నారు. పెత్తందార్లు తమ స్వలాభం కోసం టీడీపీలోకి వెల్లురు తప్పా పేదలంతా వైసీపీలోనే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మావులూరు అభినయ్ రెడ్డి, సిగినం సుబ్రహ్మణ్యం, పంబాల జనార్ధన్‌రెడ్డి, నిరంజన్, మహీధర్‌రెడ్డి, ఫణినాయుడు, తంబు, గంగమ్మ, తంబు వెంకటేశ్వర్లు, అంగా ఫకీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 28 నుంచి శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**పొదలకూరు, మే 4, ప్రభాతవార్త :** పొదలకూరులో వెలసిన శ్రీ లక్ష్మి గోదాసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో 2 వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 28 వ తేది నుంచి జూన్ 3 వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవస్థానం నిర్వాహకులు తెలిపారు. ఈ బ్రహోత్సవాల్లో ఎవరికైనా ఉభయకర్తలుగా ఉండాలనుకుంటే ఆలయం దేవస్థానం కమిటీని సంప్రదించవల్సిందిగా కోరారు. ఈ బ్రహ్మోత్సవాలు ఏడు రోజులు పాటు నిత్య అన్నదానం దేవస్థానం వద్ద జరుగడుతఉందన్నారు. ఈ నిత్యాన్నదానానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదానానికి విరివిగా విరాళాలు ఇవ్వాల్సిందిగా కోరారు.



100 మందికి 5 వేలు, 200 మందికి పది వేల రూపాయిలు ఇలా ఎంతమందికైనా పెట్టవచ్చున్నారు. అన్నదానం చేసేటప్పుడు మీ గోత్రం నామాలన్నీ కూడా చెప్పడం జరుగుతుందన్నారు. భక్తులు బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అన్నదానానికి విరాళం ఇవ్వదలచిన వారు, ఉభయకర్తలు ఉండాలనుకున్న ఆలయ కమిటీ 9701639156, 9948673151 నెంబర్లకు సంద్రించాలని కోరారు.

## ఉపాది కూలీలకు మజ్జిగ పంపిణీ



**వింజమూరు,మే4,ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరిధిలోని ఉపాది పనులు చేస్తున్న బిసికాలనీ, సుజాతనగర్, జైభీం నగర్‌కాలనీవాసులకు సొసైటీ మాజీ చైర్మెన్ జూపల్లి రాజారావ్ శనివారం మజ్జిగ పంపిణీ చేశారు. వింజేటమ్మ కొండ సమీపంలో పనిచేస్తున్న కూలీల వద్దకు జూపల్లి రాజారావ్, ముంతా శ్రీనివాసులు, చేబ్రోలు వసంతకుమార్, నీలం పెరుమాళ్ళు , వార్డు మెంబర్ కప్పూరి వెంకటరత్నం, భోజనపు ఆనంద్, గాలి శేషయ్య, చవల చంద్ర, ఆరికొండ సురేష్, పెద్దేటి కేశవరావ్, సాదం ప్రవీణ్ తదితరులతో కలసి కూలీల వద్దకు వెళ్ళి మజ్జిగ ప్యాకెట్లు అందజేసి ఈనెల 13నజరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ తరపున పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కాకర్ల సురేష్‌ను తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాలుగా వింజమూరు కేంద్రంగా అన్న క్యాంటీన్, బ్యూటీషియన్, మహిళలకు శిక్షణ, సంజీవిని ఆరోగ్యరథం , అనారోగ్య బాధితులకు ఆర్థికసహాయం ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలను కాకర్ల సురేష్ చేపట్టారన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఉదయగిరి నియోజకవర్గం లోని ఫ్లోరిన్ ప్రాంతాల్లో వేమిరెడ్డి ట్రస్ట్ ద్వారా వందలాది మినరల్ వాటర్ ప్లాంట్‌లను అందించారన్నారు. నిరుపేదలైన విద్యార్థులకు ఉచిత చదువు ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టారన్నారు. ఇలాంటి సేవా మూర్తులను మనం గెలిపించుకోవాల్సిన అవసరంఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలిగిరిమండలంలో మరోసారి వైసిపికి షాక్



**వింజమూరు,మే4,ప్రభాతవార్త :** కలిగిరి మండలంలోని కావలి ముస్తాపురంకు చెందిన సుమారు వందమంది వైసిపి నాయకులు , కార్యకర్తలు కలిగిరి మండల కన్వీనర్ బి.వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ముస్తాపురం సర్పంచ్ పి.సుబ్బానాయుడు సారథ్యంలో శనివారం కాకర్ల సురేష్ సమక్షంలో తెలుగుదేశంపార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కాకర్ల సురేష్ మాట్లాడుతూ ప్రజా సేవకులమైన నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, తనకు నియోజకవర్గ ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు వీలుంటుందన్నారు. గడిచిన 40సంవత్సరాలుగా ఈప్రాంతంలో ఎమ్మెల్యేలుగా ఉన్నవారు ఏమాత్రం అభివృద్ధి చేయలేదన్నారు. ఈప్రాంతం అభివృద్ధి చెందిందంటే తెలుగుదేశం హయాంలోనేనన్నారు. నియోజకవర్గ ప్రజలు పెద్ద మనసుతో వేమిరెడ్డిని, తనను ఆశీర్వదించి తమ విలువైన ఓటును తెలుగుదేశంపార్టీకి వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పి.సుబ్బానాయుడు, మాలేపాటి రమేష్, కొండపనాయుడు, మద్దినేని వెంకటేశ్వర్లు, గాలి కృష్ణయ్య, అన్నం మాల్యాద్రి, మల్లిఖార్జున, శ్రీకాంత్, శ్రీహరి, ఆర్.వెంకయ్య, సునీల్, రమేష్, సుబ్బానాయుడు, బర్రే వెంకటయ్య, సి. హెచ్.చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెండు బైక్‌లు ఢీ - ఒకరు మృతి

**అనుమనముద్రంపేట,మే4,ప్రభాతవార్త :** మండలంలోని బీరా పేరు వాగు వద్ద శనివారం రెండు బైక్‌లు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలైనాయి. మృతుని బంధువుల వివరాల మేరకు ఆత్మకూరు నుంచి పనులు చూసుకొని స్వగ్రామమైన సంగం మండలం పెరమనకు ఏఎస్‌పేట మీదుగా వెళుతున్న తుమ్మల శివ (26) ఫ్యాషన్ ప్రో బైక్‌పై వెళుతుండగా హసనాపురం నుండి ఏఎస్‌పేటకు పల్సర్



బైక్‌పై వెళుతున్న ఏఎస్‌పేట ఎస్టీకాలనీకి చెందిన జెసిబి ఆపరేటర్ మహేష్ బైకు బీరాపేరు వాగు సమీపంలో వేగంగా ఢీకొన్నాయి. ఈసంఘటనలో పెరమనకు చెందిన శివ ప్రమాద స్థలంలో నే మృతిచెందాడు. మహేష్‌కు తీవ్ర గాయాలు కావడంతో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సంఘటన విషయాన్ని తెలుసుకున్న చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి మృతదేహాన్ని పరిశీలించారు. విషయం తెలుసుకున్న మృతుని బంధువులు సంఘటనా స్థలానికి చేరుకొని కన్నీరుమున్నీరుగా విలపించారు. విషయం తెలుసుకున్న ఏఎస్‌పేట పోలీసులు సంఘటనా స్థలానిని చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. పోస్టుమార్టంకై మృతదేహాన్ని ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## నేడు మర్రిపాడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

**మర్రిపాడు,మే4,ప్రభాతవార్త :** ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదివారం మర్రిపాడు మండలంలో పర్యటిస్తారని కార్యాలయ ప్రతినిధి తెలిపారు. ఉదయం 8గంటలకు పొంగూరు కండ్రిక, 8.30గంటలకు పొంగూరు, 9.30గంటలకు కేతిగుంట, 10.380 గంటలకు పల్లిపాడు, సాయంత్రం 4గంటలకు పడమటి నాయుడుపల్లి, చుంచులూరు పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని కార్యాలయ ప్రతినిధి తెలిపారు.



## చంద్రబాబు వల్లనే పెన్షనర్లకు అవస్థలు



**బుచ్చి మే 4 ప్రభాతవార్త :** చంద్రబాబునాయుడు వల్లనే పెన్షనర్లకు అవస్థలు వచ్చాయని వైసిపి నాయకులు యరటపల్లి శివకుమార్‌రెడ్డి,కో ఆప్షన్‌మెంబర్ దస్తగిరి విమర్శించారు.శాంతినగర్‌లో పర్యటించిన సందర్భంగా వారు మాట్లాడుతు నిమ్మగడ్డ రమేష్ ఎన్నికల కమీషనకు ఫిర్యాదు చేయడం వల్ల ,వాలింటర్లు ఆగిపోవడం వల్ల అవ్వాతాతలకు రావల్సిన పెన్షన్లు ఆగిపోయాయని ప్రస్తుతం వారు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. వైసిపి హాయంలో వాలింటర్లు పెన్షన్ ఇంటికి వేకోజామున తీసుకొని వచ్చి ఇచ్చేవారని ఆయన తెలిపారు.అవ్వాతాతలకు పెన్షన్ సక్రమంగా రావాలంటే మరోసారి వైసిపి అధికారంలోకి రావాలని అన్నారు.ఎంపి అభ్యర్ధి వేణుంబాక విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యేగా నల్లపరెడ్డి ప్రసన్నకు మార్‌రెడ్డిని గెలిపిం చాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తిరుమలరెడ్డి, షేక్ షబ్బీర్, షేక్.అన్వర్, మల్లి,షారు, అఖిల్, సాయిబాబా తదితరులు పాల్గోన్నారు.

## తుమ్మలపెంట రోడ్డు బాగుపడాలంటే టిడిపి అధికారంలోకి రావాలి



**కావలి రూరల్, మే 4 ప్రభాతవార్త :** గత టిడిపి పాలనలో వేసిన తుమ్మలపెంట రోడ్డు ప్రస్తుతం గుంటలమయమై అటుగా వెళ్లే వాహనదారులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని, ఈ రోడ్డు బాగుపడాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని టిడిపి రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల ఉపాధ్యక్షులు మందవ వెంకట్రావు తెలిపారు. మందవ వెంకట్రావు ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులు తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలనే ప్రచార కార్యక్రమంలో భాగంగా తుమ్మలపెంట రోడ్డు పరిస్థితి చూపిస్తూ వాహనదారులకు, పాదాచారులకు, ప్రజలకు తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని దివ్యాంగులతో కలిసి కోరారు. అనంతరం ఆయన మాట్లాడారు. విభిన్న ప్రతిభావంతులకు ఒక దేవుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఆయన ఎన్నో సంక్షేమ పథకాలను దివ్యాంగులకు ప్రవేశపెట్టారన్నారు.కావలి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి టిడిపి అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డిని, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను గెలిపించుకున్నట్లయితే తుమ్మలపెంట రోడ్డు బాగుపడుతుందన్నారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. తుమ్మలపెంట రోడ్డు గుంతలమయమై వుందని ఈ రోడ్డున వెళ్లే వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుందన్నారు. ఈ రోడ్డును పట్టించుకున్న నాథుడే లేడన్నారు. రానున్న ఎన్నిలలో టిడిపికి ఓటు వేస్తే ఈ రోడ్డు రూపురేఖలే మారుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆలోచించి ఎంతో అనుభవం వున్న నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల నేతలు కోడూరు సోమయ్య, నన్నూరి మాధవరావు, జాన్ సురేష్, కుమారి బాబు, కుమారి చిన్న, ప్రళయకావేరి మస్తానమ్మ, సుబ్రమణ్యం, ఈశ్వరయ్య, గాలం మాలకొండయ్య, దివ్యాంగులు పాల్గొన్నారు.

## 27వ వార్డులో హోరెత్తిన కావ్య ఎన్నికల ప్రచారం



**కావలి, మే 4 ప్రభాతవార్త :** కావలి పట్టణ 27వ వార్డులో ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ఎన్నికల ప్రచారం భారీ టిడిపి జెండాల రెపరెపల మధ్య నేతల కేరింతల మధ్య హోరెత్తింది. టిడిపి కావలి నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్,టిడిపి సీనియర్ నేత గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, మాజీ ఎయంసి డైరెక్టర్ తిరివీధి ప్రసాద్ తదితర టిడిపి నేతల సారథ్యంలో శనివారం కావ్య ఎన్నికల ప్రచారం సాగింది. డిజె శబ్దాల మధ్య మత్స్యకార నేతలు కోలాహలం అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కావలి టిడిపి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ కావలి ఎమ్మెల్యే అరాచకాలకు అడ్డుకట్టవేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే అవినీతి, అరాచకాలపై ఆయన విరుచుకుపడ్డారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా అధికారం చేపడితే తప్ప రాష్ట్రాభివృద్ధి జరగదన్నారు. ఒక్క అవకాశం తనకు కల్పించి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుని గద్దెనెక్కించాలన్నారు. కావ్యకు మహిళలు హారతులు పట్టారు. పూలవర్షం మధ్య స్వాగతం పలికారు. తిరివీధి ప్రసాద్ డ్రమ్ము వాయిస్తూ అందరిని ఉత్సాహపరిచారు.

## చంద్రన్న పాలనలోనే ఆర్యవైశ్యులు అభివృద్ధి

**పొదలకూరు, మే 4, ప్రభాతవార్త :** ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే ఇప్పటి దాక సాధించిన అభివృద్ధి కేవలం చంద్రబాబు నాయుడు పాలనలోనే సాధ్యమైందని వైసిపి పాలనలో దౌర్జన్యాలకు గురై వ్యాపారాలు చేసుకోలేక దిక్కు తోచని స్థితిలో ఆర్యవైశ్యులు మనోభావంతో టిడిపికి పట్టం కడుతున్నారని సర్వేపల్లి నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి పిన్నెల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఇంటింటా టిడిపి గెలుపు కోసం కూటమి పాలనకై ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఆర్యవైశ్యులు పాల్గొని ఆర్యవైశ్యులకు తెలుగుదేశం పార్టీ రాజకీయంగా ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేసి అన్ని విధాల ఆదుకుని నేడు ఓటు అడుగుతుందని ఆలోచించాలని టిడిపికే ఓటు వేయాలని వారు కోరారు. చంద్రన్న పాలన వస్తే స్థానిక వ్యాపారులకు ప్రాధాన్యత రాష్ట్రానికి మాజీ ముఖ్యమంత్రి రోశయ్య కేవలం ఆయన ఆకాంక్షలు ఆర్యవైశ్యుల కార్పొరేషన్ బలోపేతం, పన్నుల రద్దు, రైతు మిల్లర్లు చెల్లించే సర్ చార్జీలు, పాతవిధానం ఇలాంటి అనేక ఆర్యవైశ్యులకు నిరంతరం ఉపయోగపడే అంశాలు టిడిపి అధికారంలోకి వస్తే చంద్రన్నకే సాధ్యమని వారు పేర్కొన్నారు. ఈ మేరకు ఇంటింటికి ఆర్యవైశ్య టిడిపి నాయకులు తిరుగుతూ కూటమికి ఓటు వేయాలని చంద్రన్నను గెలిపించాలని ఆర్యవైశ్యులు అభివృద్ధి చెందాలని ఇందుకు ప్రత్నామ్యాయం వేరేది లేదంటూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పొట్టి సుధాకర్, ఆకులూరు విజయ్, అమర్తలూరు చెంచయ్య, గుట్టం మిరా మధు, కాకుమాని సతీష్, పెసల రాము, పెసల వెంకటేశ్వర్లు, పెసల బ్రహ్మయ్య, మునుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేడు షర్మిలారెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలి



**కోవూరు, మే 4 ప్రభాతవార్త :** కోవూరులోని బజారు సెంటర్‌లో ఆదివారం మధ్యాహ్న 4 గంల వరకు జరిగే పీసీసీ అభ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి బహిరంగ సభను పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా కోవూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విజయవంతం చేసేలా సహకరించాలని కాంగ్రెస్ అభ్యర్థి ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా కోవూరు నియోజకవర్గానికి ఆమె వస్తుందని, షర్మిలారెడ్డికి అఖండ స్వాగతం పలికేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం అయ్యేందుకు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్. బుజ్జయ్య, యుగంధర్, హుస్సేన్‌బాషా, తదితరులు ఉన్నారు.

## కోనలో వైభవంగా శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం

**పెంచలకోన(రాపూరు),మే4ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి కళ్యాణోత్సవం శనివారంపెంచలకోనలోని స్వామి వారి ఆస్థానమండపంలో వైభవంగా నిర్వహించారు. ఇందులో బాగంగా తెల్లవారుజామునస్వామి వారి మూలమూర్తికి అభిషే కం, పూలాంగి సేవ,గోపూజ నిర్వహించారు. ఉదయం 10



గంటలకు స్వామివారి ఆస్థాన మండపంలో స్వామి వారిని ఉభయదేవేరులతో కలసి శోబాయమానంగా అలంకరింప చేసిన తదుపరివేదపండితులు వేద మం త్రోచ్ఛరణల మధ్య స్వామి అమ్మవార్ల కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయం త్రంస్వామి, అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి ఉత్సవం నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలం కరణమండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని, స్వామి,అమ్మవార్లకళ్యాణోత్సవాన్ని తిలకించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన వసతి ఏర్పాట్లను ఆలయ డిప్యూటీకమీషనర్ విజయ సాగర్ బాబు,,ఇతర సిబ్బంది పర్యవేక్షించగా,స్వామి వారి పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులురామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, నాగరాజుస్వామి తదితరులు భక్తి శ్రద్దలతో నిర్వహించారు.

## నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ



**కోవూరు, మే 4 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తులు ఈ నెల 5,6,7 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ చేపట్టేలా అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని అన్నారు. కోవూరులోని ఆర్‌వో కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ స్థానిక పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మూడు పోలింగ్ కేంద్రాలను ఈ పోస్టల్ బ్యాలెట్ కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6 వరకు కొనసాగుతుందన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగస్తులు ఈ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా అత్యవసర సర్వీసులు అయిన వైద్య ఆరోగ్య శాఖ, రవాణా శాఖ, రైల్వే శాఖ ఉద్యోగస్తులు కూడా ఈ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని ఈ నెల 7,8,9 తేదీల్లో స్థానిక ఆర్‌వో కార్యాలయంలో చేపట్టేలా ఇప్పటికే తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

## సీనియర్ సిటిజన్స్‌కి ఇంటి వద్దనే పోలింగ్

**బుచ్చి మే 4 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీగోపాలకృష్ణయ్యస్కూల్ కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ ఇంటి వద్ద అధికారులు సీనియర్ సిటిజన్స్‌కి ఇంటి వద్దనే ఓటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు ఎంతో పకడ్బందిగా ఈకార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రస్తుతం తీవ్ర వేసవి సమయం దానికి తోడు వృద్దాప్యంతో



ఉన్నవారికి ఇంటి వద్దనే పోలింగ్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమంని పలువురు ఎన్నికల కమీషన్‌ను అభినందిస్తున్నారు.

## తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ సహకరించండి



**ఉదయగిరి,మే4,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని చంచల్‌బాబు అతిధిగృహంలో ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని రామారావు విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముందుగా ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ 14సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీని నమ్ముకుని ఉన్న బొల్లినేని రామారావుకు టికెట్టు రాకపోవడంతో ఒక్కింత నిరాశచెందిన మాట వాస్తవమని,కానీ టిడిపి గెలుపు కొరకు,చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఆయన క్యాడర్‌తో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.బొల్లినేని రామారావు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం వడ్డించిన విస్తర కాదని,టిడిపి గెలవాలంటే ఇక్కడ ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని,తనకు ఎమ్మెల్యే సీటు రానందుకు కొంచెం బాధకలిగిన మాట వాస్తవమని,కానీ అందతా గతమని,పార్టీలో ఉన్న ఏ ఒక్కరూ కూడా అదిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉండాల్సిందేనన్నారు.కాకర్ల సురేష్ ఉదయగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా ఖచ్చితంగా గెలిసే అవకాశం ఉందని,ప్రతి ఒక్కరూ సహకరించుకుని ఆయన గెలుపుకు కృషి చేయాలన్నారు.తాను కూడా మండలస్థాయిలో మీటింగ్‌లు ఏర్పాటు చేసి కాకర్ల సురేష్‌తో కలిసి ఎన్నికల ప్రచారం చేస్తామన్నారు.చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేసుకోకపోతే రాష్ట్రాన్ని ఎవ్వరూ కాపాడలేరని,అధిష్టాన నియమాలను తూచాతప్పకుండా పాటించే కరుడుగట్టిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తని అన్నారు.అవసరం అనుకుంటే రాజకీయాలకు దూరంగానైనా ఉంటాను కానీ తెలుగుదేశం పార్టీని వీడిపోయే ప్రసక్తేలేదన్నారు.తనను వేరే పార్టీల వారు ఎన్నిరకాలుగా ప్రలోభపెట్టి ఆహ్వానించినా తాను పట్టించుకోలేదని,పార్టీలు మారే తత్వం తనకు లేదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మేకపాటి శాంతికుమారి,ఎస్ రియాజ్,చంచల్‌బాబుయాదవ్,గురవారెడ్డి,బొజ్జా నరసింహులు,నల్లిపోగు రాజా,నల్లిపోగు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఈ నెల 7వ తేదీ వరకు ఓటింగ్‌కు అవకాశం

**నెల్లూరు అర్బన్,మే4,ప్రభాతవార్త :** భారత ఎన్నికల సంఘం అదేశాల మేరకు ఎన్నికల విధుల్లో ఉండే ప్రభుత్వ ఉద్యోగులందరూ వారి నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్‌ల ద్వారా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హరినారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు.పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకోవడానికి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేసామన్నారు.ఈ నెల 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు సర్వీస్ ఓటర్లు ఈ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్‌ల ద్వారా అసెంబ్లీ,పార్లమెంట్‌కు తమ ఓటుహక్కు వినియోగించుకోవచ్చునన్నారు.కందుకూరు నియోజకవర్గానికి సంబంధించి ఓవి రోడ్డులోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్,కావలి జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్,ఆత్మకూరు పాలటెక్నిక్ కాలేజీలో,కోవురులో పి.ఆర్.ఎన్ జడ్పి బాలికల హైస్కూల్లో,ఉదయగిరి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో,నెల్లూరు సిటీకి సంబంధించి డీకె డబ్ల్యూ కాలేజీలో,నెల్లూరు రూరల్‌కు సంబంధించి విఆర్‌లా కాలేజీలో,సర్వేపల్లికి సంబంధించి క్యాబా ఇంజనీరింగ్ కాలేజీలో ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాట్లు చేశామన్నారుఇతర జిల్లాల ఓటర్లకు సంబంధించి నెల్లూరు దర్గామిట్టలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు.సుమారు 20వేల మందికి పైగా ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వినియోగించుకొనున్నట్లు కలెక్టర్ చెప్పారు.ఒకరోజు క్యాజువల్ లీవ్ మంజూరు..ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులు వారికి కేటాయించిన ఫెసిలిటేషన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఎలక్షన్ కమిషన్ ఒకరోజు క్యాజువల్ లీవ్ మంజూరు చేసినట్లు కలెక్టర్ చెప్పారు.ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్‌ల ద్వారా పార్లమెంట్,అసెంబ్లీ స్థానాలకు సంబంధించి తమ ఓటుహక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు.

## కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



**బుచ్చి మే 4 ప్రభాతవార్త :** కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని తెలుగుదేశం పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. బుచ్చిరెడ్డిపాళెం 11 వవార్డులో జరిగిన బాబుషూరిటి. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఇమ్మడిశెట్టి సుబ్బారావు, ఇమ్మడిశెట్టి గోవిందయ్య, ఆర్‌కె. రవి, చెంబేటి రమణమ్మ, చెంబేటి ప్రసాద్ మాట్లాడుతు చంద్రబాబునాయుడు సూపర్‌సిక్స్ పథకాలపై ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారని అన్నారు. మే 13 వ తేది కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. ప్రజలు మార్పుకోరుతున్నారని వారు పేర్కున్నారు. తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్ధి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలను ఆదరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు రాధన్న, రమేష్, సుధీర్, ప్రసాద్, తాళ్లూరు సాయి, గాదంశెట్టి సాయి, బిజెపినాయకులుఇనుగూరు బాలయ్య, దర్శిబాలు, మాచవరం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కట్టుబడిపాళెంలో చలివేంద్ర ఏర్పాటు



**బుచ్చి మే 4 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని కట్టుబడిపాళెం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం గ్రామయువత సహకారంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమాన్ని డాక్టర్ చీదరాల చెన్నయ్య రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వేసవితాపాన్ని తగ్గించుకోవడానికి రకరకాల పానీయాలున్నప్పటికి పేదవాని ప్రాధమిక అవసరాలలో నీరు ఒకటి అని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు ఇటువంటి చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహారం తీర్చాల్సిన అవసరం ఎంతైనా వుందని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరు నీడనిచ్చే మొక్కలు, పండ్లు కాసే మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా వుందని అన్నారు. షేక్ ఖాజా, పొన్నపుల వెంకటేశ్వర్లు, జి. బాను, టి. వి. రత్నం, జనార్దన్, రమణయ్య, పొందయ్య, షఫి, శీనయ్య, ఖాజాబి, వెంకమ్మ, ఎస్. దినేష్తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్, వైసిపి నేతలు టిడిపిలో చేరిక



**కావలి రూరల్, మే 4 ప్రభాతవార్త :** కావలి పట్టణం 38వ వార్డు వైకుంఠపురంకు చెందిన వాలంటీర్, పలువురు వైసిపి నాయకులు వార్డు ఇన్‌చార్జులు బెజవాడ రవీంద్ర, వల్లెపు కిషోర్, బెజవాడ ప్రసన్నకుమార్‌ల ఆధ్వర్యంలో వారు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వాలంటీర్ పల్లపు జయశ్రీ, వైసిపి నేతలు పల్లపు ప్రభాకర్, పల్లపు శివకృష్ణ, పల్లపు సరిత, తన్నీరు మాల్యాద్రి, తన్నీరు కోటేశ్వరమ్మ, కుంచల ప్రవళిక, మల్లి కోటేశ్వరి తదితరులకు ఎన్డీఎ కూటమి కావలి నియోజకవర్గ టిడిపి అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పించి అండగా వుంటానని కావ్య హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో టిడిపి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు ఇంటూరి భాస్కర్‌రావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మామయ్యను గెలిపించండి శృతిరెడ్డి విజ్ఞప్తి



**మనుబోలు, మే4, ప్రభాతవార్త :** వచ్చే 2024 ఎన్నికల్లో సర్వేపల్లి టీడీపీ అభ్యర్థి, మామయ్య సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎంపీగా ఉమ్మడి అభ్యర్థి వరప్రసాద్‌ను గెలిపించాలని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కోడలు సోమిరెడ్డి శృతిరెడ్డి విజ్ఞప్తి చేశారు. మండలంలోని కొమ్మలపూడి గ్రామంలో శనివారం సాయంత్రం ఆ గ్రామ టీడీపీ నేత మన్నెమాల భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆమె గ్రామంలోకి రాగానే భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ పలుచోట్ల ఓటర్లను మామయ్యను గెలిపించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా కొత్తరోడ్డు సెంటర్లో ఆమె మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మామయ్య ఇప్పటికి మూడు సార్లు ఓడిపోయాడని, ఓడిపోయినప్పటికి మీ అందరి పక్షాన పోరాటాలు చేస్తూ మీ సమస్యల కోసం పాటుపడ్డారని శృతిరెడ్డి చెప్పారు. చాలా దఫాలు ఓడిపోయి మామయ్య బాగా అలిసిపోయారని, మీరందరూ మా మామయ్యపై నమ్మకం ఉంచి గెలిపిస్తే మీకు సేవ చేసి రుణం తీర్చుకుంటామని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తన చెల్లెలను పట్టించుకోలేదని, ఇక రాష్ట్రంలోని మహిళలకు ఏ విధంగా న్యాయం చేస్తారని శృతిరెడ్డి విమర్శించారు. అక్కడ గెలిచిన మహిళలు తమకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు లేవని చెప్పగానే మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే 18 అంకణాల స్థలం మంజూరు చేయించి తాను దగ్గరుండి ఇళ్లు కట్టించి ఇస్తానని శృతిరెడ్డి వారికి హామీ ఇచ్చారు. భాస్కర్‌రెడ్డి సమక్షంలో కొత్తరోడ్డు సెంటర్, అరుంధతివాడ, అంబేద్కర్ నగర్ పలు చోట్ల శృతిరెడ్డికి పూలమాలలు వేయడం, హారతులుపట్టడం కనిపించింది. తెలుగుదేశం నాయకులంతా శృతిరెడ్డి అండగా ప్రచారంలో పాల్గొన్నారు. ఆ గ్రామ టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ మన్నెమాల శ్రీనివాసులురెడ్డి, ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ కందుల పెంచలయ్య, ఆ గ్రామ టీడీపీ నాయకులు మరియు మండల పార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి, వర్ధినేని మస్తాన్‌నాయుడు, ఏలూరు కోదండరామిరెడ్డి, ఎస్కే అమీర్ భాషా, కరియావుల మధునాయుడు, వెందోటి భాస్కర్‌రెడ్డి, సర్వేపల్లి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లు రాజీనామా



**మనుబోలు, మే4, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యవసాయ మంత్రి వర్యులు సర్వేపల్లి వైకాపా అభ్యర్ధి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని గెలుపించుకునేందుకు 13 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. మండలంలోని జట్లకొండూరు పంచాయతీ జట్లకొండూరు గ్రామానికి చెందిన 13 మంది శనివారం పంచాయతీ కార్యదర్శి ఆత్మకూరు వెంకటరమణకు అందరూ వచ్చి తమ రాజీనామా పత్రాలను అందజేశారు. ఆ గ్రామ ఉప సర్పంచ్ ఆవుల తులసీరామ్ యాదవ్ ఆధ్వర్యంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి గ్రామంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశారని, ఆయనను మెజార్టీతో గెలిపించుకోవడం మా బాధ్యత అని, ఇందుకోసం తాము రాజీనామా చేసి వైఎస్సార్‌సీపీ పార్టీకి ప్రచారం చేసి కాకాణి గెలుపించుకుని రాష్ట్రంలో మళ్లీ వైకాపా ప్రభుత్వాన్ని తీసుకురావడమే ధ్యేయంగా పనిచేస్తామని వాలంటీర్లు ఘంటాపథంగా చెప్పారు.

## దామరమడుగు గ్రామ పంచాయితి కార్యాలయము

ఆర్.ఓ.సి.నెం.01/2024 తేది: 04-05-2024

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా దామరమడుగు గ్రామ పంచాయితీ ఈ క్రింది షెడ్యూల్లో తెలిపిన ప్రకారం దామరమడుగు గ్రామ పంచాయితీ కార్యాలయం నందు, పంచాయితీ కార్యాదర్శి గారిచే సీల్డ్ టెండర్లు తేది 14-05-24 మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు హాజరైన టెండర్ దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండర్ దాఖలు చేయువారు ఈ క్రింది తెలిపిన విధంగా ధరావత్తు చెల్లించి టెండర్ల యందు పాల్గొనవచ్చును. ధరావత్తు చెల్లించని టెండర్లు అంగీకరించబడవు.

| వ.నెం | టెండర్ వివరములు | టెండర్ ధరావత్తు |
|---|---|---|
| 1 | PWS సామాన్లు దఫాలు వారిగా సరఫరా చేయుట | 100/- |
| 2 | తేది 01.04.2024 నుంచి 31.03.2025 వరకు గ్రామ పంచాయితీ యందలి వీధులు శుభ్రంగా చిమ్ముట కాలువలు శుభ్రం చేయుట-10 మంది, పంపు ఆపరేటర్లు ముగ్గురు-3, మోటారు వైర్లు రిపేరు చేయుటకు ఎలక్ట్రీషన్-1 మరియు పారిశుద్ధ్య ట్రాక్టర్‌కు లైసెన్స్ పొందిన డ్రైవర్-1 | 1100/- |

సం/- Sk.హమీద్, పంచాయితీ కార్యదర్శి, దామరమడుగు గ్రామ పంచాయితీ

## సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు మేలు



**నెల్లూరు వైద్యం, మే 4, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి నగర ఎమ్మెల్యే అభ్యర్ధి సతీమణి పొంగూరు రమాదేవి తెలిపారు. శనివారం సిటీ నియోజకవర్గంలోని 53వ డివిజన్‌లోని, వెంకటేశ్వర పురం, విజయపాల డైరీ బ్యాక్ సైడ్, 51వ డివిజన్ నక్కల వాళ్ళ సెంటర్, ప్రాంతాల్లో నేడు రమాదేవి, నారాయణ సోదరి వల్లి, ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ, సూపర్ సిక్స్ పథకాలను తెలియజేసారు. ఈ సందర్భంగా రమాదేవి మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మేనిఫెస్టో అద్భుతంగా ఉందని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే తొలి సంతకం మెగా డీఎస్సీ మీద చేస్తారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకువచ్చి, యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు, ఉద్యోగం వచ్చేవరకు నెలకు 3000 రూపాయిలు నిరుద్యోగ భృతిని అందిస్తారని, రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి, ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తులకు ఒక భరోసాను అందజేసారు. డ్రైవర్లు కార్మికులకు సాధికారక సంస్థ ఏర్పాటు చేసి అన్ని వర్గాల వారికి ప్రమాద భీమా హెల్త్ ఇన్సూరెన్స్ అందిస్తారు. ఆటో టాక్సీ, టిప్పర్, లైసెన్స్ కలిగిన డ్రైవర్లకు సంవత్సరానికి 15000 ఆర్థిక సాయం, జీవో 21 రద్దు చేసి ఫైన్‌లా భారం తగ్గింపు, వాహనాలపై పెంచిన గ్రీన్ టాక్స్ తగ్గింపు, డ్రైవర్లకు కార్మిక సంఘాలకు భవన కార్మికులకు సామాన్య ప్రజలకు చంద్రన్న భీమా వర్తింపజేసి, ప్రమాదం సంబంధించినప్పుడు సహజ మరణానికి ఐదు లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయిలు అందిస్తారని, ఇంత వరకు నగరంలో స్థలాలు ఇల్లు లేని పేద వారందరికీ, రెండు సెంట్లు భూమిని అందించి, అంతేకాకుండా స్థలాలు ఎవరికైతే ఉన్నాయో వారందరికీ కూడా అందమైన ఇళ్లను నిర్మించి ఇస్తాం, చంద్రబాబు నాయుడు విడుదల చేసిన ఆరు సూత్రాల ప్రణాళిక ప్రజలకు ఎంతో ఉపయోగకరం, నగరంలో ఎక్కడ పర్యటిస్తున్న నారాయణ, విపిఆర్‌లకు ప్రజలు ఎంతో మద్దతు తెలుపుతున్నారు. రేపు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక, నారాయణ రాష్ట్రం నుండి విపిఆర్ సెంట్రల్ నఉండి ప్రత్యేక విధులు తీసుకువచ్చి, పది కాలాల పాటు నెల్లూరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తారు. రానున్న ప్రభుత్వంలో బలమైన ప్రాతినిధ్యం ఉండేలా, ఎంపిగా వీపిఆర్‌ని, ఎమ్మెల్యేగా నారాయణని మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి, జనసేన, బీజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రౌండ్ ఎర్త్ పైపులకు నీటి సరఫరా



**వింజమూరు, మే4, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరిధిలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఏర్పాటు చేసి ఉన్న గ్రౌండ్‌ఎర్త్‌కు శనివారం విద్యుత్ శాఖ సిబ్బంది ట్యాంకర్లతో నీటిని సరఫరా చేశారు. దీనివలన ట్రాన్స్‌ఫార్మర్‌లో విద్యుత్ అంతరాయం కలుగకుండా ఫీజులు నిలబడతాయని ట్రాన్స్‌కో ఎఇ సి. హెచ్. శ్రీనివాసులు తెలిపారు. ప్రస్తుతం వేసవి తాపం 48డిగ్రీలకు చేరడంతో భూతాపం పెరిగి ఎర్త్‌కు నీరు అందకపోవడంతో విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని దీన్ని అదిగమించేందుకు నీటి ట్యాంకర్ల ద్వారా ఎర్త్ దిమ్మెలకు నీటిని పడుతున్నారన్నారు. నిత్యం ట్రాన్స్ ఫార్మర్‌లో ఫీజులు పోతుండడంతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందన్నారు. నీటిని పట్టడం వలన కొంతమేర ఈ సమస్యను పరిష్కరించవచ్చన్నారు.

## వైసీపీ మేనిఫెస్టో ప్రజలకు ఉపయోగకరం



**కోవూరు, మే 4 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల విడుదల చేసిన మ్యానిఫెస్టో ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తనయుడు నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం వడ్డిపాలెం, తదితర ప్రాంతాల్లో శనివారం ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు లాగా అలవికాని హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేసేలా ముఖ్యమంత్రి ఎన్నికల మ్యానిఫెస్టోను పెట్టలేదన్నారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఎంతమేరకు ప్రజలకు చేయవచ్చో అంతవరకే ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీలను పొందుపరచారన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో తమ ప్రభుత్వం ద్వారా ప్రతి ఇంటికి మంచి జరిగితేనే తనకు ఓటు వేయమని చెప్పిన ఏకైక వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డే అన్నారు. అటువంటి ప్రభుత్వాన్ని మరలా ప్రజలు ఆశీర్వదించాలన్నారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరికీ రెండు ఓట్లు ఇస్తారని, పార్లమెంట్ అభ్యర్థిగా విజయసాయిరెడ్డి, అసెంబ్లీ అభ్యర్థిగా ప్రసన్నకుమార్‌రెడ్డిలను గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు టి. భాస్కర్, బెల్లంకొండ విజయకుమార్, కోఆప్షన్ సభ్యులు జుబేర్‌బాషా, అంకయ్య, సంపత్, జగదీష్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు.

## చంద్రబాబునాయుడ్ని సిఎం చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి



**సీతారామపురం మే 4 ప్రభాత వార్త :** సీతారామపురం మండలం లోని బోడసిద్దాయపల్లి గ్రామం లో తెలుగు దేశం నాయకుల యారవ మోహన్ రెడ్డి బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు చంద్రబాబునా యుడ్ని ముఖ్య మంత్రి చేసు కొంటేనే రాష్ట్రం తిరిగి గాడినపడి అభివృద్ధి చెందుతుందని, అలాగే ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్ధి కాకర్ల సురేష్‌ని, ఎంపి అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను గెలిపించుకుంటేనే మెట్ట ప్రాంతమైన ఉదయగిరి అభివృద్ధి చెందుతుందని అన్నారు. అలాగే యువతకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని అన్నారు. ప్రజలందరు దేశం అభ్యర్డులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు పాల్గొన్నారు.

# Format C-1

( for candidate to publish in Newspapers, TV )

### Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the candidate : RAMIREDDY PRATAP KUMAR REDDY., (Opp Anjaneya swamytemple, Musunuru, Kavali, SPSR Nellore)

Name of political party : YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY (Independent Candidates should write "Independent" here)

Name of Election : ASSEMBLY GENERAL ELECTION-2024

Name of the Constituency : 114 - KAVALI

I, RAMIREDDY PRATAP KUMAR REDDY (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

* (A) Pending Criminal Cases

| Sl. No. | Name of Court | Case No and dated | Status of Case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Hon'ble Spl Court for trail of elected MP's and MLA's at Vijayawada | Crime No. 49/2019 of Kavali 1 Town PS, CC No.11/2022 | Charge Sheet Filed | Section 171 (C) , 188 r/w 34 IPC and 127 of RP Act. Infringement of Model code of Conduct |
| 2 | The Second Additional Judicial Magistrate of First Class Court, Nellore. | C.C.No. 36 of 2017 April_2014 | Charge Sheet Filed | Under Sec. 34 (a) and 37 (A) (3) of The AP Excise Act 1968 and Sec. 420, 487, 120 B, r/w 34 IPC. Spurious Liquor |
| 3 | The Second Additional Judicial Magistrate of First Class Court, Nellore. | C.C.No. 37 of 2017 April_2014 | Charge Sheet Filed | Under Sec. 34 (a) and 37 (A) (3) of The AP Excise Act 1968 and Sec. 420, 487, 120 B, r/w 34 IPC. Spurious Liquor |
| 4 | The Second Additional Judicial Magistrate of First Class Court, Nellore. | C.C.No. 54 of 2017 April_2014 | Charge Sheet Filed | Under Sec. 34 (a) and 37 (A) (3) of The AP Excise Act 1968 and Sec. 420, 487, 120 B, r/w 34 IPC. Spurious Liquor |
| 5 | The Second Additional Judicial Magistrate of First Class Court, Nellore. | C.C.No. 55 of 2017 April_2014 | Charge Sheet Filed | Under Sec. 34 (a) and 37 (A) (3) of The AP Excise Act 1968 and Sec. 420, 487, 120 B, r/w 34 IPC. Spurious Liquor |
| 6 | The Second Additional Judicial Magistrate of First Class Court, Nellore. | C.C.No. 38 of 2017 April_2014 | Charge Sheet Filed | Under Sec. 34 (a) and 37 (A) (3) of The AP Excise Act 1968 and Sec. 420, 487, 120 B, r/w 34 IPC. Spurious Liquor |
| 7 | The Second Additional Judicial Magistrate of First Class Court, Nellore. | C.C.No. 39 of 2017 April_2014 | Charge Sheet Filed | Under Sec. 34 (a) and 37 (A) (3) of The AP Excise Act 1968 and Sec. 420, 487, 120 B, r/w 34 IPC. Spurious Liquor |

* (B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court & Date(s) of Order (S) | Description of offence(s) & Punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| Nil | Nil | Not Applicable | Not Applicable |

**Sd/- RAMIREDDY PRATAP KUMAR REDDY**
**(114 KAVALI ASSEMBLY CONSTITUENCY)**

## శిక్షణ అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలి



**కోవూరు, మే 4 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో ఈ నెల 13వ తేదిన జరగనున్న సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పోలింగ్ అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందని, దీనిని వారు పూర్తిస్థాయిలో అవగాహనచేసుకోవాల్సిన అవసరం ఉందని కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో శనివారం ఎన్నికలు నిర్వహించే పీవోలు, ఏపీవోలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పోలింగ్ అధికారి ముందుగా ఎన్నికల సామగ్రి సక్రమంగా వచ్చిందో లేదో ఒకసారి పరిశీలించుకోవాలన్నారు. దీంతో పాటు వారికి కేటాయించిన ఈవీఎంలు కూడా ఒకసారి పరీక్షించుకోవాలన్నారు. ముఖ్యంగా మాక్ పోలింగ్ ఏ విధంగా నిర్వహించాలో ప్రతి పోలింగ్ అధికారి పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. పీవోఎలు, ఏపీవోలు వారికి కేటాయించిన విధులు, బాధ్యతలను ఎన్నికల కమిషన్ సూచించిన మేరకు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొన్న పీవోలు, ఏపీవోలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని మాస్టర్ ట్రైనర్లు చర్యలు తీసుకున్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ్, నుడా వీసీ బాపిరెడ్డిలు పరిశీలించారు.

## ఎన్నికల ప్రచారంలో వేమిరెడ్డి కుటుంబ సభ్యులు

**కొడవలూరు మే 3 ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల ప్రచారం భాగంగా కొడవలూరు మండలం, మిక్కిలింపేట గ్రామ పరిధిలో తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షుడు కోడూరు సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కోవూరు ఎన్డీఏ కూటమి అభ్యర్ధిని వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కుటుంబ సభ్యులు సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డితో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలో వస్తే కలుగు ప్రయోజనాలను వివరిస్తూ, టీడీపీ ఎన్నికల మెనిఫెస్టో సంబంధించిన కరపత్రాలు ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా వారు గ్రామస్తులకు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి, సైకిల్ గుర్తుకు ఓటు వేయమని కోరడమైనది. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడతూ కోవూరు నియోజకవర్గంలో తొలి మహిళాభ్యర్థినిగా పోటీ చెస్తున్నారని తెలిపారు. సార్వత్రిక ఎన్నికలలో ఇప్పటి వరకు 11సార్లు ఎన్నికలు జరిగితే, 7సార్లు టీడీపీ వచ్చిందని, 8వసారి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఎమ్మెల్యే కావాలని కోరారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంపీగా, ప్రశాంతిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే, నియోజకవర్గంలోని గ్రామాలన్ని అభివృద్ధి చెందుతాయని అన్నారు. కాబట్టి తెలుగుదేశంపార్టీని ఓటు వేయాలిని గ్రామ ప్రజలను కోరారు, ఈ కార్యక్రమంలో స్థానిక నాయలకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## హ్యాస్ వినియోగదారులు ఈకెవైసీ పొడిగింపు

**ముత్తుకూరు, మే4, ప్రభాతవార్త :** ఎండల దృష్టా ఆదిత్యా ఇండియన్ గ్యాస్ ఈ నెల 16నుండి 31వరకు పొడిగించినట్లు ఆదిత్య ఇండియన్ గ్యాస్ నిర్వహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదిత్యా ఇండియన్ గ్యాస్ నిర్వహకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండల దృష్ట్యా వినియోగదారుల శ్రేయస్సు కొసం ఎవ్వరూ ఈ ఎండలో గ్యాస్ ఆఫీస్ వద్దకు రావద్దని, పైన తెలిపిన తేదీల నుండి వినియోగదారులు రావాలని కోరారు.

## జగన్‌రెడ్డికి షాక్ ఇచ్చేలా ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌లో టిడిపికి పట్టం కట్టాలి

**కావలి, మే 4 ప్రభాతవార్త :** వైసిపి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి షాక్ ఇచ్చేలా ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌లో టిడిపికి ఓట్లు వేసి పట్టం కట్టాలని కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి విజ్ఞప్తి చేశారు. కావలి ఎంపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వంటేరు పాల్గొని మాట్లాడారు. రేపటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. ఒక్కసారి ఉద్యోగులు, పెన్షనర్లు ఆలోచించాలన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో జగన్‌రెడ్డి ఉద్యోగుల్ని, ఉపాధ్యాయుల్ని, పెన్షనర్స్‌ని నానా ఇబ్బందులు పెట్టారన్నారు. పరిపాలన అందించాల్సిన ఉద్యోగుల్ని ఏ విధంగా ఇబ్బందిపెట్టారో మీ అందరికి తెలుసునన్నారు. చంద్రబాబునాయుడు పాలనలో ఉద్యోగులకు 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చారన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. జీతాలు కూడా సక్రమంగా ఇవ్వకుండా వున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అన్నారు. జీతాలు, బకాయిలు కూడా ఈ జగన్‌రెడ్డి చెల్లించలేదన్నారు. కరోనా సమయంలో కూడా ఎన్నో ఇబ్బందులు పెట్టారన్నారు. విజ్ఞులైన ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఈ ఎన్నికలలో జగన్‌రెడ్డికి షాక్ ఇచ్చేలా తీర్పు ఇవ్వాలన్నారు. వైసిపి పాలనలో అన్ని వర్గాలకు చెందిన ఉద్యోగస్తులు తమ డిమాండ్లు నెరవేరక ధర్నాలు, రాస్తారోకోలు చేయడం జరిగిందన్నారు. ఓటు వేసే ముందు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఆలోచించాలన్నారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంతో పెద్దమనిషి, సేవాతత్పరుడు, అభివృద్ధి ప్రదాత అని తెలిపారు. ఆయనను మంచి మెజార్టీతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు గెలిపించాలన్నారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అవినీతి అరాచకాలకు అడ్డుకట్ట వేసి టిడిపి అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డిని మంచి మెజార్టీతో గెలిపించాలన్నారు. జగన్ మేనిఫెస్టోలో కూడా ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఊరట లేదన్నారు. అంగన్‌వాడీలు ఎన్ని రోజుల పాటు రోడ్డు మీదకు వచ్చి ఉద్యమాలు చేసిన విషయాలు గుర్తుంచుకోవాలన్నారు. 5, 6, 7 తేదిలలో పోస్టల్ బ్యాలెట్‌లో ఓటు వేసి చంద్రబాబునాయుడుకు మద్దతు ఇవ్వాలన్నారు. చంద్రబాబు పాలనలో ప్రతి నెల 1వ తేది జీతంతో పాటు అన్ని విధాల ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో విశ్రాంత రెవెన్యూ ఉద్యోగి అజయ్‌కుమార్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ కుట్టుబోయిన రాజా తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం హయాంలోనే మైనార్టీలకు పెద్దపీట



**బుచ్చి మే 4 ప్రభాతవార్త** తెలుగుదేశం హయాంలోనే మైనార్టీలకు పెద్దపీట వేయడం జరిగిందని తెలుగు దేశం నాయకులు సూరా శ్రీనివాసులురెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని 7 వవా ర్డులో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు మైనార్టీలకు పలు పథకాలు ప్రవేశపెట్టిన ఘనత చంద్ర బాబునాయుడుకే దక్కిందని అన్నారు. ప్రజలందరు మార్పు కోరుకుటుంటున్నారని ఆయన తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు కావాలంటే టిడిపి ఉమ్మడి అభ్యర్ధులను దీవించాలని ఆయన కోరారు. ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి విజయం చేకూర్చాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గుత్తా శ్రీనివాసులు , మైనార్టీనాయకులు 7 వవార్డు ఇన్‌చార్జి ష బ్బీర్, ముని, షబ్బీర్, సందాని, అక్తర్, సర్దార్, షామిల్, జుబేర్, సందాని, జిలానీ, జమీర్, నాయబ్, అష్వక్, సుభాని, అనీస్, రఫీ, గౌస్‌భాషా తదితరులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి దంపతుల్ని ఆశీర్వదించండి



**బుచ్చి మే 4 ప్రభాతవార్త** దాతృత్వానికి నిర్వచనం చెప్పే వేమిరెడ్డి దంపతుల్ని ఆశీర్వదించాలని జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, వల్లూరురాఘవరెడ్డి, కత్తిమహేష్ కోరారు. నాగమాం బాపురం, కొట్టాలు గామంలో బాబుషూరిటి, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో వారు మాట్లాడుతు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడ్ని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని వారు కోరారు. ప్రజలందరు చంద్రబాబుపాలనపై ఆసక్తిగా ఉన్నారని వారు తెలిపారు. టిడిపి ఉమ్మడి ఎంపి అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాక ర్‌రెడ్డిని, ఎమ్మేలే అభ్యర్ధి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఉదయగిరి రూపు రేఖలు మారుస్తా : కాకర్ల

**జలదంకి, మే4, ప్రభాతవార్త :** ఒక్క అవకాశం ఇచ్చి నన్ను శాసన సభ్యు నిగా గెలిపిస్తే ఉదయగిరి నియోజ క వర్గ రూపు రేఖలు మారుస్తానని ఉ మ్మడి అభ్యర్ధి కాకర్ల సురేష్ పేర్కొ న్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మండలంలో విస్తృతంగా పర్య టించారు. ముందుగా గోవన్నపాళెం



నుండి ప్రారంభించి, టంకం వారి పాళెం, నెహ్రూనగర్ గిరిజన కాలనీ, అప్పారావుసంఘం, కర్కోటకపాళెం , కమ్మపాళెం, కమ్మవారి పాళెం చామ దల గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ప్రచార రథం పై వీధుల వెంట ప్రజలకు అభివాదం చేస్తూ ముం దుకు కదిలారు. ప్రతి గ్రామంలో తెలుగుదేశం, జనసేన, బీజేపి పార్టీల నాయకులు, కార్యకర్త లు, అభిమానులు కాకర్ల కు ఘన స్వాగతం పలికారు. పూల వర్షం , డప్పు వాయిద్యాలు , బాణాసంచా పెలుళ్ళ మధ్య మహిళలు ఆయనకు ఆహారతులు ఇస్తూ దీవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడ్డ మెట్టప్రాంత ఉదయగిరిని అన్ని విధాల అభివృద్ధి పరుస్తామనీ అన్నారు. రైతు కు టుంబం నుండి వచ్చిన నేను రైతు సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతానని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి ఏలు బడిలో రాష్ట్రం అప్పులు పాలైందనీ దుయ్యబట్టారు. అనుభవజ్ఞుడైన నారాచంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. సంపదను సృష్టించి సంక్షేమాన్ని అందించగల ఘనుడు ఒక్క చంద్రబాబేనని స్పష్టం చేశారు. కావున మే 13 న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే గా తనకు, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను గెలి పించాలనీ అభ్యర్ధించారు. ఈ కార్యక్రమములో మండల టీడీపీ అధ్యక్షుడు పులిగుంట మధురెడ్డి , నాయకులు చేవూరి జనార్ధన్‌రెడ్డి, మాదిరెడ్డి సుబ్బారెడ్డి , నల్లబోతు చెంచునాయుడు, కుంకు మా ల్యాద్రి, గొట్టిపాటి ప్రసాద్ నాయుడు, గంటా అశోక్ , అప్పలనాయుడు, మునగాల వెంకటేశ్వర్లురెడ్డి, తిరుమ లరెడ్డి, జనసేన, బీజేపి నాయకులు పాల్గొన్నారు.

## బాబు, పవన్‌లకు వీడ్కోలు తెలిపిన అబ్దుల్ అజీజ్‌లు

**నెల్లూరు వైద్యం, మే 4, ప్రభాతవార్త** చంద్ర బాబు, పవన్‌లకు వీడ్కోలు పలికిన టీడీపీ నా యకులు నారా యణ, విపిఆర్, అబ్దుల్ అజీ జ్‌లు టిడిపి అధినేత, మా జీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధి నేత పవన్ కళ్యాణ్‌ల నెల్లూరు పర్యటన విజ యవంతంగా ముగిసింది. అనంతరం వారు నెల్లూరు నారాయణ మెడికల్ కళాశాల మె దానంలో హెలిప్యా డ్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు, పవ న్ కళ్యాణ్‌లకు మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు, ఎంపి



వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్‌లు, పలువురు ముఖ్య నేతలు ఘనంగా వీడ్కోలు పలికారు. అక్కడ నుంచి స్పెషల్ హెలికాప్టర్‌లో వారు పయనమయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లతో సెల్ఫీలు, ఫోటోలు దిగేందుకు అభిమానులు పోటీ పడ్డారు.

## రత్నయ్యతో పాటు 53 కుటుంబాలు టిడిపిలోకి చేరిక



**నెల్లూరు వైద్యం, మే 4, ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు మండలంలో దొరువుల పాలెం పంచాయితీకి చెందిన వైసిపి కీలక నేతలు మాజీ ఎంపిటిసి సభ్యుడు, ప్రస్తుత ఉప సర్పంచ్ పర్రి రత్నయ్య 53 కుటుంబాలతో కలిసి, నగరంలోని వేదయపాలెంలో ఉన్న తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సర్వేపల్లి నియోజకవర్గం అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కార్యాలయంలో, సోమిరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో టిడిపిలో చేరిన వారిలో నాగరాజు, ఏడుకొండలు, ఈశ్వరయ్య, వెంకటశేషయ్య, వెంకయ్య, పరంధామయ్య, మురళి, ముంగర శేషయ్య, పెదిపిన చెంచురామయ్య, చిలక పాటి సుబ్బయ్య, ముంగ శ్రీహరి, నడవల పాపయ్య తదితరులు ఉన్నారు.

## వైసిపి అభ్యర్దుల విజయం కోసం మేకపాటి కీర్తిరెడ్డి ప్రచారం



సంగం మే 4 ప్రభాతవార్త మండలకేంద్రమైన సంగంలో వైసిపి అభ్యర్థుల విజయం కోసం మేకపాటి కీర్తిరెడ్డి ప్రచారం నిర్వహించారు. దివంగతనేత మేకపాటి గౌతంరెడ్డి సతీమణి కీర్తిరెడ్డిని ప్రజలు శాలువాలు కప్పి ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకుంటే ప్రజలందరికి సంక్షేమపథకాలు అందుతాయని అన్నారు. అలాగే ఎంపి అభ్యర్ధి వేణుంబాక విజయసాయిరెడ్డిని, ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని గెలిపించుకోవాలని ఆమె కోరారు. అవ్వాతాతలకు వేకోజామున పెన్షన్ రావాలంటే వాలింటర్లు అవసరమని, జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే ఇవ్వన్ని అందుతాయని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో ఆమె వెంట వైసిపి నాయకులు కంఠాబత్తిన రఘునాదరెడ్డి, జడ్‌పిటిసి సభ్యురాలు రావుల లక్ష్మీ, రావుల ప్రసాద్‌గౌడ్ , పలువురు వైసిపి నాయకులున్నారు.

## నారాయణకి మద్దతు తెలిపిన అక్కినేని అభిమానులు



**నెల్లూరు వైద్యం, మే 4, ప్రభాతవార్త** మాజీ మంత్రి నెల్లూరు సిటీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూ రు నారాయణను, సినీ నటుడు యువసామ్రాట్ అక్కినేని నాగార్జున అభిమానులు సంఘం ప్రెసిడెంట్, వారి మిత్ర బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నగరంలోని గోమతి నగర్‌లో నారాయణ క్యాంప్ కార్యాలయంలో నారాయణతో వారు భేటీ అయ్యారు. నాగార్జున అభిమానులందరూ నారాయణకు మద్దతు తెలిపారు. ముందుగా నారాయణను అభిమానులు శాలువాలతో సన్మానించి సత్కరించారు. రానున్న ఎన్నికల్లో మీ విజయానికి తమ వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని నారాయణకు అభిమానులు హామీ ఇచ్చారు. అనంతరం నారాయణ మాట్లాడుతూ తనకు మద్దతు తెలిపారు. అక్కినేని నాగార్జున అభిమా నులందరూ పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం రెండూ జరగాలంటే ఎన్డీకే కూటమి అధికారంలోకి రావాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటేసి టిడిపి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.

## పట్టాభిరాం రెడ్డి 150 కుటుంబాలతో టిడిపిలోకి చేరిక



**నెల్లూరు వైద్యం, మే 4, ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజకవర్గంలో మాజీ ఎంపిపి, మాజీ సర్పంచ్‌ చే రెడ్డి పట్టాభిరామిరెడ్డి 150 కుటుంబాలతో కలిసి, శనివారం నగరంలోని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యు డు, మాజీ మంత్రి, సర్వేపల్లి నియోజకవర్గ టిడిపి అభ్యర్ధి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ పసుపు కుండువాలను కప్పి సోమిరెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం చేరెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, ఆర్ధికంగా అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ సాధ్యమవుతుందని, దాని దృష్టిలో ఉంచుకుని నేడు సోమిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరడం జరిగిందన్నాడు.

## ఓటర్ల జాబితాను అభ్యర్థులకు పంపిణీ చేసిన-రిటర్నింగ్ అధికారి

**నెల్లూరు కార్పొరేషన్, మే 4, ప్రభాతవార్త:** ఎన్నికల సంఘం ఆదేశముల మేరకు, జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు 117-నెల్లూరు నగర అసెంబ్లీ నినో యజకవర్గం-తేదీ. 25/04/2024 నాటికి సమీకృత ఓటర్ల జాబితాను రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ 117-నెల్లూరు నగర అసెంబ్లీ నియోజకవర్గం గుర్తిం పు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులకు అంద




జేశారు. స్థానిక కార్పొరేషన్ లోని కంమాండ్ కంట్రోల్ విభాగంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరై ఫైనల్ ఓటర్ల జాబితాను ఆర్.ఓ నుంచి అందుకున్నారు. ఇతర గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, ఇండిపెండెంట్ల అభ్య ర్థులు ఎన్నికల కమిషన్ వెబ్ సైట్ నుంచి, కార్పొరేషన్ కుతగు రుసుమును చలానా ద్వారా చెల్లించి జాబి తాను రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి పొందగలరని రిటర్నింగ్ అధికారి తెలియచేశారు.

## చివరి విడత ఎన్నికల శిక్షణ తరగతులు పూర్తి:రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్




**నెల్లూరు కార్పొరేషన్, మే 4, ప్రభాతవార్త:** చివరి విడత ఎన్నికల శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకు ని, వివిధ అంశాలపై విషయ పరిజ్ఞానం పెంచుకోవాలని 117-నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గం రిట ర్నింగ్ అధికారి, కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికా రు లు, సెక్టర్ అధికారులకు స్థానిక డి.కె మహిళా కళాశాలలో చివరి విడత ఎన్నికల శిక్షణలో బాగంగా శనివారం శిక్షణా తరగతులను నిర్వహజంచారు. ఈ సందర్భంగా ఆర్.ఓ మాట్లాడుతూ చీఫ్ ఎలక్షన్ కమిషన్ వారి ఆదేశాల మేరకు, జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు శిక్షణ తరగతులను నిర్వహజంచి పి.ఓ, ఏ.పి, ఓ.ల విధి విధానాల గురించి క్షుణ్ణంగా వివరించామని, శిక్షణలో అన్ని అంశాలపట్ల ఉత్తమ తర్ఫీదును ఇచ్చి సందేహాలకు తావులేకుండా వివరించామని తెలిపారు. శిక్షణలో ట్రయల్ పోలింగ్ నిర్వహించి, ఎన్నికల్లో ప్రతీ విభాగం చేయాల్సి న అన్ని విధులనూ చేయిస్తూ అవగాహన కల్పించారని ఆర్.ఓ వివరించారు. శిక్షణలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో మెటీరియల్ పరిశీలించుకోవడం, మెటీరియల్ స్వాధీనం పొందాక పోలింగ్ కేంద్రాలకు తరలించడం, మార్క్ పోల్ విధానం, ఈ.వి.ఎమ్ ల సీలింగ్ విధానం, ప్రతికూల పరిస్థితుల్లో ఈ.వి.ఎమ్ ల రీ ప్లేస్‌మెంట్, ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ తదితర అంశాలపై అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ అవగాహన కల్పించారు. ఎన్నికల విధుల్లో పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా శిక్షణ దశలోనే పూర్తి స్థాయిలో అవగాహన కల్పించామని ఆర్వో పేర్కొన్నారు. అనంతరం శిక్షణలో పొందిన పరిజ్ఞానాన్ని పరిశీలించేందుకు ఎన్నికల అధికారులకు నమూనా పరీక్షను నిర్వహించారు. ఈ శిక్షణలో నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ శర్మధ, ఏ.ఆర్ఓ దేవి కుమారీ, ఏ.ఈ.ఆర్.ఓ ప్రసాద్ రావు, టి.పి.ఆర్.ఓ ప్రసాద్ మేనేజర్ ఇనా యత్తుల్లా, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## మేకపాటిని కలిసిన కనియంపాడు నేతలు,కార్యకర్తలు



**వరికుంటపాడు, మే4, ప్రభాతవార్త :** వరికుంటపాడు గ్రామ పంచాయతీలోని కనియంపాడు గ్రామానికి చెందిన వైకాపా నేతలు, కార్యకర్తలు శనివారం ఉదయగిరి నియోజకవర్గ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. దుత్తలూరు లోని మేకపాటి క్యాంపు కార్యాలయాలంలో ఆత్మీ య సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మే 13 న జరగనున్న ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేసి మేకపాటికి మంచి మెజారిటి తెప్పిస్తామనీ హామి ఇచ్చారు. ఈ కార్యక్రమములో సర్పంచ్ కొండెపోగు దిలీప్‌కు మార్, నాయకులు రేగలగడ్డ కోటయ్య, గుర్రం భాస్కర్‌రెడ్డి, కొండెపోగు రమేష్, రేగలగడ్డ బంగారు బాబు, కందికట్టి హేబేల్, దావీదు, వెంకటేష్, వినోద్, ఎలియాజర్, ఆదాము, మోషే, రమేష్, అజయ్ పాల్గొన్నారు.

## ఆదాని కృష్ణపట్నం పోర్టుకు ప్రతిష్టాత్మకమైన అవార్డు



**ముత్తుకూరు, మే4, ప్రభాతవార్త** ఆదాని కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్(ఎకెపిఎల్) 16వ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండి యన్ ఇండస్ట్రీస్(సిఐఐ)సదరన్ రీజియన్ 5ఎస్ ప్రొసెస్ మెచ్యూఇటీ ఎక్సలెన్స్ అవార్డు శనివారం చెన్నైలో 2023-2024 అందుకుంది. ఎంపిక చేసిన పరిశ్రమలకు అవార్డులను అందజేసేందుకు చైన్నైలో సిఐఐ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇహెచ్ఎస్, ఏజిఎమ్ వేణుగోపాల్‌రెడ్డితోపాటు మధుసూధన్, నాగార్జున, రేవతి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జిజె రావు మాట్లాడుతూ వ్య ర్థాలను తగ్గించడం, సామర్థ్యాన్ని పెంచడం ద్వారా ఉత్పాదక వ్యవస్థను రూపొందించడానికి, నిర్వహించడానికి 5దశల పద్దతిని విజయవంతంగా ఆదాని కృష్ణపట్నం పోరు అమలు చేసినందుకు ఆదాని కృష్ణపట్నం పోర్టుకు ఈ అవార్డు లభించడం హర్షనీయమన్నారు. భద్రత విషయంలో కూడా గతంలో ఆదాని కృష్ణపట్నం పోర్టుకు సిఐఐ అవార్డు లభించిన విషయం ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆదాని కృష్ణపట్నం పోర్టు పర్యావరణ పరిరక్షణ, భద్రతకు పెట్టపీట వేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అవార్డు రావడం పట్ల మరింత బాధ్యత పెరిగిందన్నారు.




## సోమిరెడ్డితో భేటి అయిన బొల్లినేని,బీద రవిచంద్ర

**నెల్లూరు వైద్యం, మే 4, ప్రభాతవార్త** నగరంలోని వేదయపాలెంలో ఉన్న తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఉద యగిరి నియోజకవర్గ మా



జీ శాసన సభ్యులు బొల్లినేని వెంకట రామారావు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యా దవ్‌లు శనివారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు కాసేపు రాజకీయాలపై చర్చించుకున్నారు.

## ఎన్నికల కురుక్షేత్రంలో పేదలు, మహిళలు జగన్మోహనరెడ్డి పక్షాన : ప్రసన్న

**కొడవలూరు మే 4 ప్రభాతవార్త:** ఎన్నికల కురుక్షేత్రం మొదలైందని, పేదల మధ్య పెత్తనందారులకు జరిగే ఎన్నికల పోరా టంలో పేదలు, మహిళలు జగన్మోహన్‌రెడ్డి పక్షానా ఉన్నారు అని వైసీపీ ఎమ్మెల్యే అ భ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి అన్నా రు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కోవూ రునియోజవర్గంలోని కొడవలూరు మండ లంలోని రాచర్లపాడు, రేగడిచెలిక, పెయ్య లపాలెం నందు శనివారం కోవూరు ఎమ్మె



ల్యే అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి, డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, స్థానిక వైసీపీ నాయ కులతో, కార్యకర్తలతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కు ల, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి, వైయస్ జగన్మోహన్‌రెడ్డి అ ని తెలిపారు. ఎన్నికలు వచ్చేసరికి పగటి వేషగాళ్ళు, రక రకాల వేషాలతో గ్రామాల్లో తిరుగుతున్నారు అని అన్నారు. అయితే కరోనా కష్టకాలల్లో, వీరంతా వచ్చి, ఏమి చేశారు అని ప్రశ్నించారు. గడప - గడప మన ప్రభుత్వంలో ప్రతి గడపను తొక్కి, ప్రజలకు సంక్షేమ పథకాలను వివరించామని, ఒక వేళ్ల సంక్షేమ పథ కాలు అందని వారికి, ఏ సమస్యల కారణాలను అధికారు వద్ద తెలుసుకోని, వారికి సంక్షేమం వచ్చే విధంగా చేశామని అన్నారు. అంతేకాక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలుకు ఎల్లవేళల అండాగా ఉంటామని తెలిపారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జగన్మోహన్ రెడ్డిని అడ్డు పెట్టుకొని చాలా సంసాదించు కున్నాడు అని అన్నారు. అయితే మైనారిటీ, బీసిలకు ఎమ్మెల్యే సీటు ఇచ్చారని అలిగి, పార్టీ వీడి టీడీపీలోకి వెళ్లిపోయారని తెలిపారు. బీసీలు, ఎస్టీలు, ఎస్సీలు నేరుగా మా ఇంటికి వచ్చి నేరు నా ప్రక్కన కూర్చుంటారు, నాతో మాట్లాడే అవకాశం ఉంటుందని తెలిపారు. అయితే వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఇంటి వద్ద అటువంటి పరిస్థితి లేదన్నారు. ఏ నాయకుడు, మీకు దగ్గరగా ఉన్నారు, మీ సమస్యలు, ఎవ్వరు తీర్చ కలుగుతారు అని క్కసారి అలోచించండి కోరారు. కాబట్టి తిరిగి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా, ఎంపీ అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని,, నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కావున మీ ఓటును ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, పెయ్యలపాలెం నాయకుడు మరియు గండవరం సొసైటీ చైర్మన్ పెనాక నాగ శ్రీనివాసులురెడ్డి, పెయ్యలపాలెం సర్పంచ్ పెనాక అనుసరెడ్డి, పెనాక సుభాష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శారధ, అరవింద ప్రతినిధి పెనాక గోపినాథ్, ఎంపీటీసి పేరం అరుణ కుమారి, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పవన్ సమక్షంలో జనసేనలో చేరిన నూనె మల్లిఖార్జున యాదవ్

**నెల్లూరు, మే4 ప్రభాతవార్త-విద్య** వైకాపా పార్టీ నాయ కులు, కా ర్పోరేషన్ కో ఆప్షన్ సభ్యుడు నూనె మల్లి ఖా ర్జున యాదవ్ శనివారం వైకాపాను వీడి జనసేన పార్టీ అధి నేత పవన్‌కళ్యాణ్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ నూనెకు పార్టీ కం డువా కప్పి పార్టీలోనికి సాధరంగా ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా నూనె మాట్లాడుతు ప్రజల సంక్షే మం కోసం వి లాసవంతమైన జీవితాన్ని విడనాడి రాజకీయాల్లోకి



వచ్చిన మహోన్నత వ్యక్తి పవన్‌కళ్యాణ్ అని కోనియా డారు. పవన్ రక్తం చిందిన సంపాదించిన నగదును ప్రజలకోసం, రైతుల కోసం కర్చుచేయటం చూస్తుంటే ఆయనలోని కరుణ అర్ధమౌతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ఎన్‌డిఏ కూటమి తప్పక అధికారంలోని వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో పవన్‌కు ఉన్న ఆదరణ ఎవ్వరికి లేదని, ఈ సారి వైకాపాకు డిపాజిట్లు కూడా దక్కవన్నారు. జిల్లాలో పార్టీ బలోపే తానికి తన వంతు కృషిచేస్తామని, జనసేన పార్టీలో చేరినందుకు గర్వపడుతున్నారన్నారు. తమ అధినేత పవన్‌కళ్యాణ్‌ను ముఖ్యమంత్రికి చేసుకునేందుకు శక్తి వంచన లేకుండా పాటుపతడతామన్నారు. అధినేత తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటుని అందరిని కలుపుకు పోతామన్నారు. ఈ కార ్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న మేకపాటి అభివన్‌రెడ్డి




**ఉదయగిరి, మే4, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని కృష్ణంపల్లి, ఆర్లపడియ గ్రామాల్లో అక్కి భాస్కర్‌రెడ్డి, అక్కి ప్రమీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఉయదగిరి నియోజకవర్గ యువ నేత మేకపాటి అభినవ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయనకు భారీ సంఖ్యలో తరలివచ్చిన మహిళలు పూలు, మంగళహారతులతో ఘనస్వాగతంపలికారు. వైసీపీ ప్రభుత్వంలో తమకు రోడ్లు, నీరు లాంటి సమస్యలు లేకుండా తగిన ఏర్పాట్లుచేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతులు తెలి పారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సి న బాధ్యత మనందరిపై ఉందని ఆయన తెలిపారు. తన తండ్రి అయిన మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని, ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ శాసనసభ్యుడిగా వేణుంబాక విజయసాయిరెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా కొన్ని కాలనీల్లో పర్యటించిన ఆయన అక్కడ ఉన్న యువతతో ముచ్చటిస్తూ మొదటిసారి ఓటుహక్కు కలిగిన యువత ఓటును ఖచ్చితంగా వినియోగించుకోవాలని కోరారు. అందుకు అక్కడున్న యుతవ వైయస్ జగన్‌కేనని గట్టిగా నినాదాలు చేశారు. ఎండను సైతం లెక్కచే యకుండా వచ్చిన అవ్వ, తాతలకు మేకపాటి అభినవ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూలు వినయ్‌రెడ్డి, వీరారెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి తదితరులు పాల్గొన్నారు.